## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 సంచిక:32 సోమవారం,ఆగస్ట్ 25, 2025 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


# గగన్‌యాన్ మిషన్..

## ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం

- గగన్‌యాన్ ప్రాజెక్టులో ఇస్రో మరో కీలక పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది.
- క్రూ మాడ్యూల్‌కి సంబంధించిన మొదటి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్ట్ ను నిర్వహించారు.
- ఈ పరీక్షలో భాగంగా, హెలికాప్టర్ సహాయంతో మాడ్యూల్‌ను ఎత్తుకు తీసుకెళ్లి, దాన్ని కిందకు జారవిడిచారు.

పేజి 2లో



# ఢిల్లీ సీఎంపై దాడి..

## వెలుగులోకి పలు భద్రతా లోపాలు!



ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా సివిల్ లైన్స్‌లోని తన అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఆమెపై దాడి జరగడం తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై దర్యాప్తు జరిపిన అధికారులు రాజ్ నివాస్ మార్గ్‌లోని ఆమె అధికారిక నివాసంలో భద్రతా లోపాలను గుర్తించారు. నిందితుడు గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సకారియా రాజేశ్‌భాయ్ ఖిమ్జీభాయ్(41)గా గుర్తించి ఇదివరకే అదుపులోకి తీసుకున్నారు.
ఈ ఘటనపై విచారణ జరిపిన అధికారులు.. లోపాల కారణంగా 'పెను ప్రమాదం' సంభవించే అవకాశాన్ని ప్రస్తావించారు.

పేజి 2లో

# ఎరువుల ధరలు పెంచి అమ్మితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు

- వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని సూచించారు.
- ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించే వారిపై కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు.
- ఎరువుల లభ్యత, సరఫరాపై ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.
- జిల్లాల వారీగా ఎరువుల వివరాలను ఆరా తీశారు.



అమరావతి: వ్యవసాయేతర అవసరాలకు యూరియా తరలిపోకుండా కట్టడి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఎరువుల లభ్యత, సరఫరాపై సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎస్, డీజీపీ, వ్యవసాయశాఖ, విజిలెన్స్ అధికారులతో సమీక్షించారు. జిల్లాల వారీగా ఎరువుల లభ్యత, సరఫరా వివరాలపై ఆరా తీశారు. విజిలెన్స్ తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. యూరియా, ఎరువుల స్టాక్ చెకింగ్ చేపట్టాలని స్పష్టం చేశారు.
ఎరువుల ధరలు పెంచి అమ్మిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎంతమేర ఎరువులు సరఫరా జరుగుతుందో అధికారులు వివరించారు. ప్రైవేటు డీలర్లకు ఎరువుల కేటాయింపు తగ్గించి మార్క్‌ఫెడ్ ద్వారానే ఎక్కువగా సరఫరా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఎరువులు పక్కదారి పట్టకుండా చూడాలన్నారు.



సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు.

## సురవరం సుధాకర్‌రెడ్డి, నేను కలిసి పోరాటాలు చేశాం

హైదరాబాద్: సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి పార్థివ దేహానికి ఏపీ సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. హైదరాబాద్‌లోని మఖ్దూం భవన్‌కు ఆయన వెళ్లారు. సురవరం సుధాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం చేసిన సేవలను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. పేజి 2లో

## చంద్రబాబు, లోకేశ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం



విశాఖపట్నం: సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ చిత్ర పటాలకు విశాఖలో డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు క్షీరాభిషేకం చేశారు. డీఎస్సీ మెరిట్ జాబితా విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమంత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

### లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ

# హబ్‌గా తెలంగాణ



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌లో జరిగిన ఆసియా-పసిఫిక్ బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025లో పాల్గొన్నారు.
- బయోడిజైన్స్, లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ రంగాలకు తెలంగాణ ఒక ముఖ్యమైన కేంద్రంగా ఎదుగుతోందని ఆయన తెలిపారు.
- 2047 నాటికి తెలంగాణను దేశంలో ఒక ముఖ్యమైన ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యంగా "తెలంగాణ రైజింగ్ 2047" నినాదంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు.
- సుల్తాన్‌పూర్‌లో భారతదేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైజ్ పార్కును ఏర్పాటు చేశామని, అక్కడ 60కి పైగా కంపెనీలు ఉన్నాయని వివరించారు.

2లో

### శ్రీశైలానికి స్థిరంగా కొనసాగుతున్న వరద..

# 10 గేట్లు ఎత్తి నీటి విడుదల



సున్నిపెంట: శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 4,71,386 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 5,05,150 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 21,775 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగుల మేర ఎత్తి 4,18,060 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.50 అడుగుల మేర నీరు ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 196.11 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

పేజి 2లో

### వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం..

# ఉత్తరాంధ్రకు వర్ష సూచన



అమరావతి: ఐఎండీ సూచనల ప్రకారం వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలకు ఆనుకుని సోమవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీని ప్రభావంతో రానున్న మూడు రోజులు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.
భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పొంగిపొర్లే వాగులు, కాలువలను దాటే ప్రయత్నం చేయరాదన్నారు.

### లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ

# హబ్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బయోడిజైన్స్, లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణ ఒక ముఖ్యమైన కేంద్రంగా ఎదుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో ఆసియా-పసిఫిక్ బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్-2025 ఘనంగా జరిగింది. ఈ సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బయోడిజైన్స్‌కు ఒక గొప్ప ఉదాహరణ అని పేర్కొన్నారు. తెలంగాణను 2047 నాటికి భారతదేశంలో ఒక ముఖ్యమైన ఆర్థిక శక్తిగా మార్చడమే లక్ష్యంగా "తెలంగాణ రైజింగ్ 2047" నినాదంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. 2047 నాటికి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తవుతుందని, అప్పటికి మన దేశం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

లైఫ్ సైన్సెస్, మెడికల్ టెక్నాలజీ విభాగంలో తెలంగాణ హబ్‌గా మారిందని, సుల్తాన్‌పూర్‌లో భారత్‌లోనే అతిపెద్ద మెడికల్ డివైజ్ పార్కును ఏర్పాటు చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుల్తాన్‌పూర్ పార్కులో 60కి పైగా కంపెనీలు ఉన్నాయని, ఇక్కడ ఇంప్లాంటేషన్లు, వైద్య పరికరాలు తయారు చేస్తున్నారని చెప్పారు. మన సామర్థ్యం, తెలివితేటలను ప్రజల కోసం ఉపయోగించుకోవాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. దీనికి తోడు, పరిశోధనల కోసం ప్రభుత్వం మెడికల్ డేటాను కూడా అందిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పుడు టారిఫ్‌లు, వ్యాపార సమస్యలు, యుద్ధాలతో ప్రపంచం సతమతమవుతున్నప్పటికీ, ఇది ఇన్నోవేటర్స్, స్టార్టప్‌లు ఏర్పాటు చేసుకోవడానికి సరైన సమయం అని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఆవిష్కరణలు, కొత్త ఆలోచనలు పుట్టుకొస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్.. సూపర్ సక్సెస్: ఏపీ మంత్రి కందుల దుర్గేష్

మొదటిపేజీ తరువాయి

ఒకవేళ పొరపాటున అర్హులెవరికైనా పెన్షన్ తొలగిస్తే మళ్లీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కొందరు ఎలాంటి వైకల్యం లేకుండా పెన్షన్ పొందుతున్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. అటువంటి వారికి చెక్ పెడతామన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా స్పష్టం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జడ్పీటీసీ సూరిబాబు, జనసేన పట్టణ అధ్యక్షుడు రంగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. నిడదవోలు నియోజకవర్గంలో 59 మందికి రూ.29.72 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీ పత్రాల పంపిణీ చేశారు. సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లకు మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## బాపట్ల జిల్లాలో భారీ చోరీ.. కంటెయినర్ నుంచి 255 ల్యాప్‌టాప్‌లు మాయం!



మేదరమెట్ల: బాపట్ల జిల్లా కొరిశపాడు మండలం మేదరమెట్ల వద్ద భారీ చోరీ జరిగింది. కంటెయినర్ లారీ నుంచి సుమారు 255 ల్యాప్‌టాప్‌లను దుండగులు అపహరించారు. ముంబయి నుంచి చెన్నైకి ఓ కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులు నాలుగు కంటైనర్లలో తరలిస్తున్నారు. ఈ క్రమంలో అద్దంకి మండలం చిన్నకొత్తపల్లి వద్ద కంటెయినర్ అలారం బ్రేక్ అయినట్టు కంపెనీ ప్రతినిధులకు సమాచారం వెళ్లింది. ఈ ఘటన శనివారం ఉదయం చోటు చేసుకోగా.. కంటెయినర్‌ను అక్కడే వదిలేసి లారీ డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు. దీనిపై కంపెనీ ప్రతినిధులు ఆదివారం మేదరమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని చీరాల డీఎస్పీ మొయిన్ తెలిపారు. చోరీకి గురైన ల్యాప్‌టాప్‌ల విలువ సుమారు రూ.1.85 కోట్లు ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

## ఇన్నోవా కారులో కొకైన్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్



హైదరాబాద్: కారులో కొకైన్ తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్ అరెస్ట్ చేసింది. నారాయణగూడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్.అంజిరెడ్డి వెల్లడించారు. రామ్‌కోఠిలోని వర్ధమాన్ బ్యాంక్ వద్ద చేపట్టిన తనిఖీల్లో ఇన్నోవా కారులో కొకైన్ తరలిస్తుండగా ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. నాంపల్లికి చెందిన మిస్బాహిద్దీన్ ఖాన్, బంజారాహిల్స్‌కు చెందిన అలీ అస్గర్ గులాబీ, జుబైర్ అలీ (యూఎస్ఏ సిటిజన్)ను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి 33.3 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు.

## ఈ నెల 28 నుంచి 30వరకు జనసేన విస్తృతస్థాయి భేటీలు




విశాఖపట్నం: ఈ నెల 28 నుంచి 30 వరకు విశాఖలో విస్తృతస్థాయి భేటీ నిర్వహించనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జనసేన ఎమ్మెల్యేలతో కలిసి విశాఖలో ఆయన 'సేనతో సేనాని' కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొంటారని చెప్పారు. ఈ నెల 28న జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. " ఈ నెల 29న పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా చర్చిస్తాం. పర్యావరణం, రక్షిత మంచినీటి పథకం, ఉపాధి కల్పన, ఏడాది నుంచి అందించిన సుపరిపాలనపై చర్చిస్తాం. ఈ నెల 30న జనసేన మహాసభలో పవన్ కల్యాణ్ పాల్గొంటారు" అని నాదెండ్ల తెలిపారు.

## సురవరం సుధాకర్‌రెడ్డి, నేను కలిసి పోరాటాలు చేశాం

నిడదవోలు: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని.. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలకు ప్రజల మద్దతు లేకపోయినా అవాకులు చవాకులు పేలడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.



పెద్ద ఎత్తున దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మంత్రి ఖండించారు. కుల, మత, పార్టీ, ప్రాంత, వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శక విధానంలో సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. సుధాకర్‌రెడ్డితో తనకు సుదీర్ఘ రాజకీయ సంబంధాలు ఉన్నాయన్నారు. గతంలో కలిసి పోరాటాలు చేసినట్లు గుర్తుచేశారు. సురవరం దేశ రాజకీయాల్లోనూ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారని తెలిపారు. దిల్లీలో వివిధ ప్రభుత్వాలు ఏర్పాటు చేసినప్పుడు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేసిన ఉద్యమంలో, ఇతర అనేక సందర్భాల్లో కలిసి పోరాడినట్లు వివరించారు.

"నేనంటే సుధాకర్‌రెడ్డికి ప్రత్యేక అభిమానం ఉండేది. ఆయన్ను జీవితంలో ఎప్పుడూ మరచిపోలేను. వ్యక్తిగతంగా నేను చేసే పనులను ఆయన ప్రోత్సహించేవారు. అలాంటి మంచి మిత్రుడు, శ్రేయోభిలాషి చనిపోవడంపై సంతాపం వ్యక్తం చేస్తున్నా. ఆయన మరణం సీపీఐకి ఎంత నష్టమో.. సమాజానికి అంతే నష్టం. ప్రత్యేకంగా దేశానికి, రాష్ట్రానికి తీవ్ర నష్టం. ఆయన సేవాభావం ఎప్పటికీ గుర్తుంటుంది" అని చంద్రబాబు తెలిపారు.

# గగన్‌యాన్ మిషన్.. ఎయిర్ డ్రాప్ టెస్ట్ విజయవంతం

మొదటిపేజీ తరువాయి

భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ అంతరిక్ష ప్రాజెక్టులో ఇస్రో మరో ముందడుగు వేసింది. క్రూ మాడ్యూల్‌కు సంబంధించిన తొలి ఇంటిగ్రేటెడ్ ఎయిర్ డ్రాప్ టెస్టు ను విజయవంతంగా నిర్వహించింది. వాయుసేన, నౌకాదళం, డీఆర్డీవో, కోస్ట్‌గార్డ్‌ల సంయుక్త సహకారంతో ఈ పరీక్షలు చేపట్టింది.

ఈ ప్రయోగంలో భాగంగా మాడ్యూల్ నమూనాను హెలికాప్టర్ సాయంతో నింగిలోకి తీసుకెళ్లి.. కిందికి జారవిడిచారు. పారాచూట్ల సాయంతో ఆ మాడ్యూల్ వేగాన్ని తగ్గించుకుంటూ. సముద్ర జలాల్లో సురక్షితంగా దిగింది. మానవసహిత అంతరిక్ష ప్రయోగాల సమయంలో వ్యోమగాములు భూమికి సురక్షితంగా తిరిగి వచ్చేందుకు దీన్ని ఉపయోగిస్తారు. మాడ్యూల్ భూవాతావరణంలోకి ప్రవేశించిన అనంతరం దాని వేగ నియంత్రణ, ల్యాండింగ్ విషయంలో పారాచూట్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. సంక్లిష్టమైన ఈ వ్యవస్థ పనితీరును పరీక్షించడమే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టినట్లు సమాచారం.

భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో చేపట్టిన గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో అనేక పరీక్షలు నిర్వహిస్తోంది. జులైలో సర్వీస్ మాడ్యూల్ ప్రొపల్షన్ సిస్టమ్(%వాపీూా%)కు సంబంధించి రెండు హాట్ టెస్టులను విజయవంతంగా చేపట్టింది. 2027లో తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఇటీవల వెల్లడించారు.

# దిల్లీ సీఎంపై దాడి.. వెలుగులోకి పలు భద్రతా లోపాలు!

మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా హోం మంత్రిత్వ శాఖకు నివేదికను సమర్పించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ దాడి తర్వాత సీఎం రేఖా గుప్తాకు కేంద్ర ప్రభుత్వం జెడ్ కేటగిరీ భద్రతను కల్పించింది. ఇందులో 20-22 మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది ఆమెకు భద్రతకు కల్పిస్తారని అధికారులు 'ఈటీవీ భారత్'కు తెలిపారు. నిరంతరం ఆమెకు రక్షణ కల్పించడానికి అదనపు సిబ్బందిని కూడా ఏర్పాటు చేశారు.

**కాంప్లెక్స్‌లోకి వెళ్లడానికి, రావడానికీ ఒక్కటే గేటు**

రెండు నెలల కిందట, సీఎం రేఖాగుప్తాకు 1/8 , 2/8 రాజ్ నివాస్ మార్గ్‌లో రెండు బంగ్లాలు కేటాయించారు. అందులో ఆమె ఒకదాన్ని తన నివాసంగా, మరొకటి క్యాంప్ కార్యాలయంగా ఉపయోగిస్తున్నారు. ఈ కాంప్లెక్స్‌లో మరో రెండు బంగ్లాలు కూడా ఉన్నాయి. వాటిని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి రవి ఇంద్రరాజ్ సింగ్, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్‌లకు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. నాలుగు బంగ్లాలకు ప్రవేశించడానికి, బయటకు వెళ్లేందుకు మార్గం ఒక్కటే ఉండటం ప్రధాన భద్రతా లోపం అని అధికార వర్గాలు పేర్కొన్నాయి. నివేదికలో వెలుగులోకి వచ్చిన మరో లోపం ఏమిటంటే.. సిబ్బంది, అక్కడికి వచ్చే సందర్శకులు ఒకే మార్గాన్ని ఉపయోగించడం. దీంతో ప్రతి ఒక్కరినీ నిశితంగా పరిశీలించడం కష్టంగా మారిందని ఆయా వర్గాలు పేర్కొన్నాయి.

భాజపా ఎమ్మెల్యే డాక్టర్ అనిల్ గోయల్ దీనిపై స్పందించారు. నిర్మాణ సంబంధిత సమస్యలను కూడా ఎత్తి చూపారు. కాంప్లెక్స్ ప్రహారీ గోడ ఎత్తు చాలా తక్కువగా ఉందన్నారు. ఎవరైనా సులభంగా లోపలికి దూకే విధంగా ఉందని తెలిపారు. "కాంప్లెక్స్‌కు మూడు వైపులా ప్రైవేట్ అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. భద్రతా సిబ్బంది నిరంతరం నిఘా నిర్వహించడం కష్టతరంగా మారింది" అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నివాసం చుట్టుపక్కల ఉన్న సీసీటీవీ కెమెరాలను కూడా అప్‌డేట్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అన్ని రాష్ట్రాల మాదిరిగా దిల్లీ ముఖ్యమంత్రికి శాశ్వత నివాసం లేదన్నారు. రేఖా గుప్తా బంగ్లా టైప్-7 అని, సాధారణంగా ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేటాయించే టైప్-8 ఇళ్ల కంటే కాస్త చిన్నదిగానే ఉంటుందని అధికారులు తెలిపారు.

## 'ఆ సూచన నాకూ వర్తిస్తుంది'.. పెళ్లిపై రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు

తన పెళ్లి విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సరదా వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై ఆర్జేడీ అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్ తో మాటామంతీ కొనసాగుతోందని తెలిపారు. 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా బిహార్‌లోని అరారియాలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, రాహుల్ గాంధీ మధ్య ఈమేరకు సంభాషణ సాగింది.

సమావేశంలో భాగంగా తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్రమంత్రి, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నేత చిరాగ్ పాసవాన్ ఇక పెళ్లి చేసుకోవాలంటూ సూచించారు. ఈ క్రమంలోనే పక్కనే కూర్చున్న రాహుల్ గాంధీ వెంటనే మైక్ అందుకుని.. 'ఈ సూచన నాకూ వర్తిస్తుంది.' అని వ్యాఖ్యానించారు. 'ఇదే విషయాన్ని మా నాన్న ఎప్పటినుంచో చెబుతున్నారు కదా' అని



తేజస్వీ బదులిచ్చారు. 'అవును. దీనిపై ఆయనతో చర్చలు కొనసాగుతున్నాయి' అని రాహుల్ బదులిచ్చారు. ఈ సరదా సంభాషణతో అక్కడ నవ్వులు విరబూశాయి.

ఓనం పండుగకి... మోనాలిసా ఆహ్వానిస్తే!

రాహుల్ గాంధీ పెళ్లిపై రెండేళ్ల క్రితం పట్నాలో లాలూప్రసాద్ యాదవ్ తనదైన శైలిలో నవ్వులు పూయించిన సంగతి తెలిసిందే. "మా మాట విను.. పెళ్లి చేసుకో. మేమంతా నీ బరాత్‌కు రావాలనుకుంటున్నాం. వివాహానికి విముఖత చూపుతుండటంతో మీ అమ్మ (సోనియా గాంధీ) ఆందోళన చెందుతోంది" అని వ్యాఖ్యానించారు. తాజా సమావేశంలో ఇదే విషయాన్ని రాహుల్ ప్రస్తావనకు తీసుకొచ్చినట్లు సమాచారం.

## చట్టసభలు.. ప్రజా సమస్యలపై చర్చించడానికే గానీ.. రాజకీయ లబ్ధికి కాదు: అమిత్ షా

దిల్లీ: చట్ట సభలు.. ప్రజాసమస్యలపై చర్చలు జరపడానికే గానీ.. రాజకీయ లబ్ధి పొందేలా వ్యవహరించడానికి కాదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. దిల్లీలో జరుగుతున్న 'ఆల్ ఇండియా స్పీకర్స్ సమావేశం'లో కేంద్రమంత్రి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో జరిగే చర్చలు దేశాభివృద్ధిని ప్రభావితం చేస్తాయని చెప్పారు.

"చర్చలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలు విపక్షాల కారణంగా సజావుగా జరగలేదు. ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దీని గురించి ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలి. అర్థవంతమైన చర్చలు జరగాలి. సభా గౌరవాన్ని, స్పీకర్ పదవి గౌరవాన్ని పెంపొందించడానికి కృషి చేయాలి.



ప్రజాసమస్యలపై నిష్పాక్షపాతమైన చర్చలు జరపడానికి చట్ట సభలను వేదికగా మార్చుకోవాలి. వాటి నిబంధనల మేరకు సమావేశాలు జరిగేలా చూడాలి"అని అన్నారు.

సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి తొలి భారతీయ స్పీకర్‌గా పనిచేసిన విఠల్‌భాయ్ పటేల్‌కు కేంద్రమంత్రి అమిత్ షా నివాళులర్పించారు. వందేళ్ల క్రితం స్పీకర్‌గా విఠల్‌భాయ్ పటేల్ ఎన్నికతోనే దేశంలో పార్లమెంటరీ చరిత్ర మొదలైందన్నారు. అప్పటి బ్రిటిష్ పాలనలో 1919 డిసెంబర్ 24న దేశంలో సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ఏర్పాటైంది. 1925లో విఠల్‌భాయ్ పటేల్ ఈ సభకు స్పీకర్‌గా ఎన్నికయ్యారు.

## పారిపోయేందుకు నొయిడా నిందితుడి యత్నం.. కాళ్లపై కాల్పులు జరిపిన పోలీసులు

అదనపు కట్నం కోసం తల్లిదండ్రులతో కలిసి..భార్యను తీవ్రంగా కొట్టి నిప్పంటించి కేసులో నొయిడాకు చెందిన విపిన్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సీన్ రీకన్‌స్ట్రక్షన్‌కు తీసుకువెళ్తుండగా సిర్సా చౌరాహా సమీపంలో పోలీసుల నుంచి గన్ లాక్కొని, పారిపోవడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. వెంటనే అతడి కాలిపై కాల్చి..అదుపులోకి తీసుకున్నామన్నారు.

భార్యను చంపాననే పశ్చాత్తాపం విపిన్‌లో ఏమాత్రం కనిపించట్లేదని పోలీసులు పేర్కొన్నారు. తన భార్యను తాను హత్య చేయలేదని..ఆమే పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుందని నిందితుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. భార్యాభర్తల గొడవలు సాధారణ విషయాలని..ఈ మాత్రం దానికే నిక్కీ ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏముందంటూ తిరిగి తమనే ప్రశ్నిస్తున్నాడన్నారు. హత్య





అనంతరం బంధువులను, పోలీసులను తప్పుదారి పట్టించేందుకు విపిన్ ప్రయత్నించినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఆమెతో ఉన్న ఫొటోలు షేర్‌చేసి..'ఆత్మహత్య చేసుకొని..నన్నెందుకు ఒంటరిగా వదిలి వెళ్లిపోయావ్' అంటూ పోస్టులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన వీడియో ఆధారంగా అతడిని అరెస్టు చేశామన్నారు.

మెర్సిడెస్ కారు ఇవ్వలేదనే..

వివాహ సమయంలో కట్నంగా కారు, నగదు, విలువైన వస్తువులు ఇచ్చినప్పటికీ నిక్కీ భర్త విపిన్, అతడి తల్లిదండ్రులు అదనపు కట్నం కోసం హింసించేవారని మృతురాలి తండ్రి పేర్కొన్నాడు. ఇటీవల తాను మెర్సిడెస్ కారు కొనుగోలు చేశానని..నాటి నుంచి తమకు కూడా అదే కారు ఇప్పించాలని విపిన్ పలుమార్లు ఒత్తిడి తీసుకువచ్చాడన్నారు. ఈ నేపథ్యంలోనే అదనపు కట్నం కోసం ఈ దారుణానికి పాల్పడ్డాడని వాపోయారు. నిందితులకు కఠిన శిక్ష విధించేలా అధికారులను ఆదేశించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను కోరారు.

నొయిడాకు చెందిన నిక్కీ అనే మహిళను గురువారం అదనపు కట్నం కోసం ఆమె భర్త, అత్త తీవ్రంగా కొట్టి..పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న బాధితురాలిని స్థానికుల సహాయంతో ఆమె సోదరి ఆస్పత్రికి తరలించగా అప్పటికే నిక్కీ ప్రాణాలు కోల్పోయింది. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# నర్సంపేట్ పురవీధుల గుండా శ్రీకృష్ణుని పల్లకి ఊరేగింపు కార్యక్రమం.

- శోభాయాత్ర పల్లకి సేవ మహబూబాద్ శాఖ ఆధ్వర్యంలో నర్సంపేటలో.
- భగవద్గీత జ్ఞానం ప్రతి ఒక్కరికి అందించడమే ఊరు ఎరిగింపు ముఖ్య ఉద్దేశం.

**జనసముద్రం న్యూస్ 25 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**





ఎల్కతుర్తి మండల ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాద్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమినీ పురస్కరించుకొని ప్రతిమను 16 వ తేదీన నర్సంపేటలో లలిత గృహం వద్ద ప్రతిమ కొలువు చేసి నిత్య పూజలు జరిపి 8వ రోజు 24వ తేదీ ఊరేగింపు చేయడం జరిగింది. 8వ రోజు సోమవారం శ్రీ కృష్ణ ప్రతిమను ఊరేగింపు ప్రతిమ ఉన్న కొలువు ప్రాంగణం నుండి నర్సంపేట్ పురవీధుల్లో తిరిగి లలిత గృహం వద్దకు పల్లకి సేవ చేసి ప్రతిమ కొలువు తీరే ప్రాంగణం వరకు శ్రీ కృష్ణ ప్రతిమను మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా చేయడం జరిగింది. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం అన్న ప్రసాద వితరణ చేసి శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం నర్సంపేట్ పురవీధుల్లో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోకల ఉచ్చారణ తో భక్తులు పరవశించి ఊరేగింపు కార్యక్రమంలో చాలా ఇష్టంగా పాల్గొని మా అదృష్టమని తెలియజేశారు గ్రామ ప్రజలు భక్తులు తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షము నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా శ్రీకృష్ణ పక్షంలో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీకృష్ణుడు జన్మించడం శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానమును ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు అమావాస్యలో చీకటికి పోతాడు అంటే జన్మలోకి వెళ్తాడు అని అర్థం అందుకే శ్రీకృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమినే ఎంచుకొని జగద్గురువుగా పుట్టడం జరిగింది జ్ఞాన అజ్ఞానములకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని జ్ఞానం నేర్చుకోవాలని ఈ సందర్భంగా మహబూబాద్ శాఖ అధ్యక్షులు కృష్ణవేణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాద్ కమిటీ అధ్యక్షులు కృష్ణవేణి, ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, లక్షట్ పేట్ కమిటీ అధ్యక్షులు రసభత్తుల రాజు, హుజురాబాద్ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, శివనారాయ సింగ్,వెంకట్, కీర్తన్, సాకేత్,రాణి, రేవతి, కల్పన,అనూష,దివిజ,క్షేత్రజ్ఞ, మహేందర్ మహబూబాద్ కమిటీ, సభ్యులు రజిత,లలిత,సుష్మ, సంయుక్త, శ్రీలత, స్రవంతి, స్వరూప, సంతోష,రేఖ,శ్రీ సాయి వంశీ రామకృష్ణ, నయన్, వీరస్వామి, సుమన్, కళ్యాణి, సుమలత, పాపక్క, ఆదిత్య, దీపు, ధన్విక, కృష్ణ ప్రబోధ,భక్తులు, కాలనీవాసులు తదితరులు ఊరు ఎరిగింపు కార్యక్రమములో పాల్గొన్నారు.

# ప్రభుత్వం అన్నదాతకు ఎరువులు అందించాలి.

- రైతులంటే అంత చులకనగా కనిపిస్తున్నారా
- టీఆర్ఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్.

**జనసముద్రం న్యూస్ 25 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం**



ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగె భాస్కర్ మాట్లాడుతూ బజారుకు వచ్చే వాళ్లు అందరూ పొలంలో ఉండే వాళ్లు కాదని, రైతుల పట్ల చులకనగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడటం సబబు కాదని ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ రైతు రక్షణ సమితి (టీఆర్ఆర్ఎస్) హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగె భాస్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల కోసం పని చేసే ప్రభుత్వం తమదని గొప్పలు చెప్పి ఇప్పుడు రైతుల పట్ల కాంగ్రెస్ సర్కారు ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదని వెల్లడించారు. యూరియా కోసం రైతులు క్షేత్రస్థాయిలో పడుతున్న అరిగోసలు చూసి కూడా సంబంధిత శాఖ మంత్రి బాధ్యతారహితంగా మాట్లాడారని తెలిపారు. రైతుల విషయలో ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని, రైతుల పక్షాన తెలంగాణ రైతు రక్షణ సమితి పోరాడుతుందని స్పష్టం చేశారు. అన్నదాతకు అందించాల్సిన ఎరువులపైన మంత్రులు, ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. రైతులను చులకనగా మాట్లాడి.. విమర్శిస్తే... ప్రభుత్వంపైన ,పార్టీపైన రైతుల విశ్వాసం తగ్గుతున్నదని రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడదనే సంగతి గుర్తెరగాలని హెచ్చరించారు.

# సీపీఐ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం నిరుపేదలకు తీరని లోటు

- సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు. 24.నల్గొండ జిల్లా. దేవరకొండ**



సీపీఐ నాయకులు, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం నిరుపేదలకు లోటు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూం భవన్‌లో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విద్యార్థి రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు తన చివరి శ్వాస వరకు రాజీపడని నిరాడంబర జీవితం, రాజీపడని సిద్ధాంతంతో పనిచేశారని అన్నారు.ఏఐఎస్ఎఫ్ నుంచి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసినా, ఏనాడూ అహంకారం, అహంభావం తన దరిదాపుల్లోకి రానీయలేదు అని ఆయన అన్నారు.సురవరం సుధాకర్ రెడ్డి .తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారు.నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవి అని ఆయన గుర్తు చేశారు. 2004 నుంచి 2009 వరకు శాసనసభ్యులు గా తన కలిసి పని చేయడం జరిగింది అని,సహచరుడిగా పనిచేసిన జ్ఞాపకాలను ఇంకా మదిలోనే ఉన్నాయని ఆయన తెలిపారు.విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దం. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన అన్నారు.ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని ఆయన తెలిపారు.సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళు లర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జన సముద్రం న్యూస్ ఆగస్టు. 25.నల్గొండ జిల్లా. దేవరకొండ**



భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు,లోక్‌సభ మాజీ సభ్యుడు, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణించిన విషయం తెలుసుకొని నేడు హైదరాబాద్ లోని కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్ధుం భవన్ వద్ద సురవరం సుధాకర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు.విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రియాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారని అన్నారు.సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం కుటుంబ సభ్యులు, అభిమానులకు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కేశవపట్నం పోలీసుల దాడి - పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా కేశపట్నం**



శనివారం రాత్రి 10 గంటల ప్రాంతంలో కేశవపట్నం పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తాడికల్ గ్రామంలో జరిగింది.పోలీసుల సమాచారం ప్రకారం, తాడికల్ గ్రామానికి చెందిన జనగామ శ్రీనివాస్ నిర్వహిస్తున్న కూల్ డ్రింక్స్ షాపులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్.ఐ. నేతృత్వంలో పోలీసులు దాడి చేశారు. దాడిలో ములుగురి రవి, రాగుల రామస్వామి, జనగామ శ్రీనివాస్, కొరిమి ఉదయ్ కుమార్ అనే నలుగురిని పట్టుకున్నారు.వారి వద్ద నుండి రూ.5,370 నగదు, నలుగు సెల్ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్.ఐ. శేఖర్ రెడ్డి తెలిపారు.గ్రామాల్లో జూదం, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు.

# రవి శాస్త్రికి నివాళులర్పించిన జవ్వాజి ఆనందరావు

**జనసముద్రం న్యూస్ మధిర :**



మధిర ఎస్సీ కాలనీకి చెందిన మాజీ శివాలయం మెంబర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కటుకూరి రవి శాస్త్రి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినారు, రవి శాస్త్రి యూత్ కాంగ్రెస్ నాయకుడుగా ఎస్సీ కాలనీలో ఎనలేని సేవలు చేశాడని, అతని మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని , చిన్న వయసులో రవి శాస్త్రి మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని జవ్వాజి ఆనందరావు మిత్ర బృందం తెలిపినారు.

# ప్రారంభానికి "నో" చుకోని పల్లె దావఖాన



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 24: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో ఉన్నటువంటి పల్లె దవఖానాను త్వరగా అందుబాటులోకి తేవాలని ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ డిండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సబ్ సెంటర్ గా ఉన్నటువంటి తవక్లాపూర్ పల్లె దావఖాన భవనం సంవత్సరం కావస్తున్న అసంపూర్తిగానే ఉందని, ప్రారంభానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు.సీజనల్ వ్యాధులతో ప్రజలు పట్టణాలకు వెళ్లలేక వృద్ధులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు.తక్షణమే పనులను పూర్తిచేసి పల్లె దావఖానను తొందరగా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారులేనియెడల మండల వ్యాప్తంగా పోరాటాలకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్,ఏఐవైఎఫ్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబోతుల మహేష్,గోద మహేష్,కోశాధికారి ఎండీ. షమీద్,సహాయ కార్యదర్శి ఎండీ ఆదిల్,నూనె మల్లేష్,యాతం సైదులు,గంట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఆగస్టు 25, మెదక్ జిల్లా**



ప్యాటగడ్డ గ్రామనికి చెందిన బిజెపి కార్యకర్త గురుచరణ్ వాలా తల్లి మాడబోయిన పోచమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు గుడికాడి లింగం గౌడ్ అన్నగారు తన వంతు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇ కార్యకరంలో బీజేపీ జిల్లా నాయకులు భాగగౌని సురేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జగ్గారి బాబు, కార్యకర్తలు గొల్ల శ్రీను, గొల్ల మహేష్ కుంట శేఖర్, గుండబోయిన చింటూ,గ్రామస్థులు గొల్ల దశరథం, బీమారి యాదగిరి, గొల్ల సందీప్, మాడబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు



# తర్నికల్ పోచమ్మ గుడికి ఇటుక కోసం 14 వేల రూపాయలు అందజేసిన జెసిబి శేఖర్ రెడ్డి

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 25**

తర్నికల్ గ్రామంలో మాదిగ ల పోచమ్మ గుడి కోసం ఈరోజు ఉదయం జెసిబి శేఖర్ రెడ్డి గారు ఒక ట్రిప్పు ఇటుక పేల్లకు గాను 14 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ వరకాల దేవయ్య కృష్ణ రత్నం చదురవెల్లి దేవయ్య వెంకటయ్య దండు మహేష్ లక్ష్మణ్ సిఎస్ నరసింహా తదితరులు పాల్గొన్నారు

# సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు

**జనసముద్రంన్యూస్, నరసరావుపేట, ఆగస్టు 24**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువజన మరియు విద్యార్థి రంగాలను సమైక్యంగా నడిపిన విప్లవ నాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం పట్ల నరసరావుపేట టీడీపి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరవింద బాబు మాట్లాడుతూ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి కార్మిక, రైతాంగ, యువజన, విద్యార్థి వర్గాల హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తని ఎమ్మెల్యే కొనియాడారు. వారి ఆదర్శాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# తాటిపల్లి రవీందర్ దంపతులు రీకాన్ మహొత్సవం...

● జాతీయ పతాకం..వాసవి మాత జెండా ఆవిష్కరణ.

● ముఖ్యఅతిథిగా హాజరైన మానేపల్లి జ్యువెలరీ స్వర్ణగిరి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు తాటిపల్లి రవీందర్ దంపతుల రీకాన్ మహొత్సవానికి ముఖ్య అతిథులుగా మానేపల్లి జ్యువలరీ , స్వర్ణగిరి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు హాజరై జాతీయ పతాకం , వాసవి మాత జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఇంటర్నేషనల్






ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు ఎల్.వి కుమార్ , వెంపటి శబరీనాథ్ లు కలిసి వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి 108 సార్లు వాసవి మాత మంత్రాన్ని జపించిన తర్వాత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ తాటిపల్లి రవీందర్ వాసవి క్లబ్ లో చేసిన సేవలను కొనియాడు శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ దంపతుల కూతుర్లు అల్లుళ్ల కొడుకు కోడలు మనవళ్లు మనమరాలు రికాన్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు ప్రముఖులు తాటిపల్లి రవీందర్ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి రామకృష్ణ , వీరవెల్లి సతీష్ , వీరవెల్లి వీరన్న , తాళ్లపల్లి రాము , బండారి వెంకన్న , గుండా రమేష్ బాబు , నూనె కిషోర్ , బికుమల్ల కృష్ణ , జి గురుమూర్తి , పురం బద్రీనాథ్ , మనోహర్ , వేములవాడ దేవస్థాన డైరెక్టర్ తాటికొండ వాణి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దూదేకుల అనీషా 9వ పుట్టినరోజు సందర్భంగా అద్భుత అన్నదానం

రైల్వే కోడూరు జనసముద్రం,న్యూస్ ఆగస్టు 24 ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా నంద్యాల మండలం ఉప్పరపేట వాస్తవ్యులు మరియు నివాసులు దూదేకుల ఆయిషా, దూదేకుల దస్తగిరి బాబు ముద్దుల కుమార్తె, దూదేకుల అనీషా పుట్టినరోజు సందర్భంగా అనీషా తమ్ముడు కియాన్ తాష్ ,అమ్మమ్మ కృష్ణవేణి కుటుంబ సమేతంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం కాశీనగరం అప్పారావు సర్కిల్ ఓబులవారిపల్లి మండలం చేరుకుని ఓయో వృద్ధులకు,దివ్యాంగులకు, బాల బాలికలకు అద్భుతమైన అన్నదానం జరిపించారు. ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావనతో పుట్టినరోజులు మరియు పెళ్లిరోజులు మరియు ఇతర శుభకార్యాలకు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకొని అన్నదానం జరిపించి గొప్ప అవకాశం కలదు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ 9703105755,9030068619, 7382868619, 7893603901, 8501005384, 9440883354.



# క్రీ.శే బొమ్మక్ సందేశ్ జ్ఞాపకార్థంగా వినాయకుడి మండపం ప్రారంభోత్సవం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.24) జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మక్ శ్రీనివాస్ కుమారుడు క్రీ.శే బొమ్మక్ సందేశ్ జ్ఞాపకార్థంగా వినాయకుడి మండపం ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మేడ్చల్ జిల్లాక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్,మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హన్మాపురం గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

● వడపర్తి నుండి చీకటి మామిడి వరకు రెండు వరుసల(డబుల్) రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

● సిపిఎం డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.24) జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం హన్మాపురం గ్రామంలో 2023లో శంకుస్థాపన చేసి 70 శాతం నిర్మాణం పూర్తి చేసిన గ్రామపంచాయతీ భవనానికి మరిన్ని నిధులు కేటాయించి పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టి,ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వడపర్తి మెయిన్ రోడ్డు నుండి చీకటిమామిడి గ్రామం వరకు రెండు వరుసల రోడ్డును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు.ఆదివారం రోజున సిపిఎం పోరు బాటలో భాగంగా భువనగిరి మండలం హన్మాపురం,వడపర్తి గ్రామాలలో సిపిఎం నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలకు కలిసి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా హన్మాపురం గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణం జరిగిన గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తి చేయాలని " నిరసన " కార్యక్రమం,వడపర్తి మెయిన్ రోడ్డు నుండి నుండి చీకటిమామిడి వరకు రెండు వరుసల (డబల్ రోడ్డు) రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తిచేయాలని " రాస్తారోకో " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా





నర్సింహ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ డి.ఎఫ్ నిధుల కింద 20 లక్షల రూపాయలు గ్రామపంచాయతీ నిర్మాణానికి మంజూరు చేయగా,70 శాతం భవనం పూర్తయిందని, మిగతా పనులు కావాలంటే ఇంకా ఐదు నుండి పది లక్షల రూపాయలు అవసరం ఉన్నాయని అన్నారు.కానీ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బిల్డింగ్ నిర్మాణ విషయంలో ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్ ప్రదేశములో పిచ్చి మొక్కలతో చెత్తాచెదారంతో భవనము కూడా శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఉందని అన్నారు.కనీసం గ్రామ పంచాయతీ కార్యదర్శి నూతన గ్రామపంచాయతీ నిర్మాణ ప్రదేశంలో పేరుకుపోయిన చెత్తను,కంప చెట్లను తొలగించే పరిస్థితుల్లో లేరని అన్నారు.స్థానిక ఎమ్మెల్యేలకు గ్రామ ప్రజలు అనేకమార్లు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని,ప్రజలు ఆవేదన చెందుతున్నారని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే స్పందించి తగిన నిధులు కేటాయించి,గ్రామపంచాయతీ భవనాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని నర్సింహ సూచించారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రం నుంచి బొమ్మలరామారం వరకు ప్రధాన రోడ్డుగా ఉన్న వడపర్తి మెయిన్ రోడ్డు నుండి చీకటిమామిడి వరకు రెండు వరుసల (డబల్ రోడ్డు) కోసం ఉన్న రోడ్డును తోవ్వి నాలుగు నెలలు గడుస్తున్న పనులు మాత్రమే జరగడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు.మట్టి,కంకర పోయడం వల్ల ప్రయాణికులు ఆ రోడ్డు వెంబడి ప్రయాణించడం వల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, వడపర్తి గ్రామంలో దుమ్ము, దూళితో, కంకర తేలి ప్రజలకు దెబ్బలు తాకి గాయపడుతున్నారని అన్నారు.నెల రోజులలో రోడ్డును పూర్తి చేస్తామన్న కాంట్రాక్టర్, అధికారులు నాలుగు నెలలైనా పనులు పూర్తి చేయడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు పనులను పూర్తి చేసి ప్రయాణికుల,ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య,హన్మాపురం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మోటె ఎల్లయ్య,వడపర్తి శాఖ కార్యదర్శి పాండాల అంజయ్య తోపాటు రెండు గ్రామాలకు సంబంధించిన సిపిఎం పార్టీ సభ్యులు,ప్రజలు బండి శ్రీను,దయ్యాల మల్లేష్ ,రాగాల రాజేశ్వర్, తోటకూరి నాగరాజు,కుసుమ మదు, పాండాల బాలరాజు, ముదుగుల రాజు, గంగనబోయిన రాజు, ఎర్రబోయిన మల్లేష్ రాపాక రమేష్, గోరంతల ఉమేష్,కొండ మనోజ్, తాటికొండ పోషమల్లు,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన అంబటి తరుణ్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.24) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పరిధిలోని అన్నం పట్ల గ్రామానికి చెందిన కసగోని బాలకిషన్ గౌడ్ ఇటీవల మృతి చెందడం జరిగింది.ఆదివారం రోజున దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి.వాళ్ళ యొక్క కుటుంబానికి మనోధైర్యం నింపారు.కూతురు మేఘనను పదవ తరగతి వరకు చదివిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం కుటుంబ సభ్యులు పాల్గొని ఒక ఇంటి ఆడబిడ్డకు ఇంత పెద్ద సహాయం చేస్తున్నందుకు వాళ్ల కుటుంబ సభ్యులు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.



# మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.24) మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ లో నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,రాష్ట్ర పిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. వారితో పాటు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జిలు బండి రమేష్, కొలన్ హనుమంత రెడ్డి, మందముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి,నక్క ప్రభాకర్ గౌడ్,సత్యం శ్రీరంగం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి,రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దిన్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జిల్లాలోని ఏ,బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్, కార్పొరేషన్ల, డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధుల,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట

ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, ఆగస్టు 24: ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి ఆలయ పవిత్రోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం పవిత్ర ప్రతిష్ట శాస్త్రోక్తంగా జరిగింది. ఇందులో భాగంగా సీతాలక్ష్మణ సమేత శ్రీరాములవారి ఉత్సవర్లను యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ విష్వక్సేనారాధన, పుణ్యహవచనం, బలిహరణ,





శాత్తుమొర, నివేదన, కుంభారాధన, ఉక్తహోమాలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో పవిత్రమాలలకు ఉపచారాలు నిర్వహించి ప్రదక్షిణగా సన్నిధికి వేంచేపు చేశారు. ధ్రువమూర్తులకు, కౌతుకమూర్తులకు, స్నపనమూర్తులకు, బలిమూర్తులకు, విష్వక్సేనులవారికి, ద్వారపాలకులకు, గరుడాళ్వార్‌కు, యాగశాలలోని హోమగుండాలకు, బలిపీఠానికి, ధ్వజస్తంభానికి, ఆలయం ఎదురుగా గల ఆంజనేయస్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్ , ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కేజీబివీల్లో నాణ్యమైన విద్యనందించాలి, డిఇఓ రమేష్ కుమార్

వెల్దండ, ఆగష్టు, 25 (జనసముద్రం న్యూస్) వెల్దండ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆదివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్టోర్ రూమ్, వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందజేస్తున్న ఆహారాన్ని డిఇఓ పరిశీలించారు. ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం నూతన మెనూ ప్రకారం అందించాలని ఈ సందర్భంగా





సిబ్బందికి డిఇఓ ఆదేశించారు, కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి డిఇఓ రమేష్ కుమార్ మధ్యాహ్న భోజనం చేశారు,అనంతరం వెల్దండ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ హాస్టల్ విద్యార్థులతో డిఇఓ మాట్లాడి విద్య బోధన, భోజన సదుపాయం ఇతర మౌలిక వసతులు ఎలా ఉన్నాయి? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయనే విషయాలను అడిగి తెలుసుకున్నారు, బాలికలు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని డిఇఓ సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్నా అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. డిఇఓ వెంట టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు తదితరులు ఉన్నారు

# పోరాట యోధుడు సురవరం సుధాకర్ రెడ్డికి ఘనంగా నివాళి

ఆగస్టు 24 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) కమ్యూనిస్ట్ యోధుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించిన పీకే మల్లేపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి ఐతపాక సైదులు ఈ సందర్భంగా ఐతపాక సైదులు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాల కోసం ఎల్లవేళలా పాటుపడ్డారని తెలియజేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. సీనియర్ సభ్యులు పోలె లాలయ్య, మండల కౌన్సిల్ సభ్యులు మిడిదొడ్డి రామకృష్ణ, బిక్షమయ్య, వెంకటయ్య, అబ్బయ్య, చెన్నయ్య పెద్ద జంగయ్య, అంజయ్య,గోపాల్, విజయ్, శివ, పోలె శివ, కుమార్ మరియు విద్యార్థి, యువజన సంఘాల సభ్యులు గ్రామస్తులు



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 42% రిజర్వేషన్ బీసీ బిల్లు కేంద్రం ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చినప్పుడే బి పి మండల్ జయంతి సందర్భంగా వారికి నిజమైన నివాళి

- చిలుగురి సుధాకర్ (మాజీ అధ్యక్షుడు,అరుంధతి యువజన సంఘం,మర్పల్లిగూడ గ్రామం)
- నేడు గ్రామ గ్రామనా బి పి మండల్ యాదవ్ జయంతి ఘనంగా నిర్వహించాలి
- మండల్ కమిషన్లోని 40 సిఫార్సులు అమలు చేసినపుడే డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ మరియు బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్ కి నిజమైన నివాళి
- మీసాల అరుణ్ కుమార్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.24) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-



ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 228వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా సి.సుధాకర్ (మాజీ అధ్యక్షుడు, అరుంధతి యువజన సంఘం, మర్పల్లిగూడ (గ్రామం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ భారత రాజ్యాంగం రూపొందించటం వల్లే ఈరోజు బహుజనులు సామాజికంగా,ఆర్ధికంగా మరియు రాజకీయంగా అగ్రవర్ణాలకు పోటీ పడే విధంగా ఎదుగుతున్నారు అని చెప్పారు.డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ బడుగు బలహీన అట్టడుగు వర్గాల జాతిపిత అని కీర్తించారు. నిత్యపూలమాల కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపుతున్న అరుణ్ కుమార్ కి నా పూర్తి సహాయసహకారాలు ఉంటాయి అని తెలియజేసారు.నేడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ యాదవ్(బి పి మండల్) 107 వ జయంతి సందర్భంగా ఆదివారం రోజున ముఖ్యఅతిథిలుగా ఆయన చిత్రపటానికి అతిధులు పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.అరుణ్ కుమార్ మాట్లాడుతూ అయన చరిత్ర తెలియజేసారు. ఆదివారం రోజున సూక్తి లలిత్ చెప్పారు:సమానత్వం అనేది సమాన వ్యక్తుల మధ్య మాత్రమే,అసమానతను సమానంగా ఉంచడం అంటే అసమానతకు స్థిరత్వాన్ని అందించడం అని బి పి మండల్ మాటలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో కట్కూరి నర్సింగ్ రావు (అధ్యక్షుడు,గంగపుత్ర సంఘం,ఘట్‌కేసర్ మున్సిపాలిటీ), బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం,ఇడబ్ల్యూఎస్ కాలనీ), సి.నారాయణ, మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షుడు,ఎస్సీ సెల్, బిఆర్ఎస్ పార్టీ,పోచారం మునిసిపాలిటీ), కడప రవి, బొడ్డు నర్సింగ్ రావు,సి.వంశీ,సి.నిఖిల్,సి.వికాస్,సి.ఉపేందర్,సి.ముఖేష్,లలిత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యాచరణ సమావేశం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు24



సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చిన 20 సంవత్సరాల సందర్భంగా, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో సంయుక్త కార్యాచరణ సమావేశం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డా. చంటి మదిరాజ్ %–% వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షులు, సూర స్రవంతి %–% రాష్ట్ర అధ్యక్షులు, మల్లం వెంకటేష్ గౌడ్ %–% ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు. సమావేశంలో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు లభించే హక్కులు, అధికారులు పారదర్శకతతో వ్యవహరించాల్సిన విధానం, ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత వంటి అంశాలపై విస్తృత చర్చ నిర్వహించారు.ప్రజా ప్రతినిధులు, సంఘ నాయకులు, సామాజిక కార్యకర్తలు కూడా సమావేశంలో పాల్గొని, సమాచార హక్కు చట్టం మరింత బలోపేతం కావడానికి తీసుకోవలసిన చర్యలను సూచించారు.

## రాష్ట్రసిపిఐ కౌన్సిలింగ్ సభ్యులుగా కొప్పొజు సూర్యనారాయణ

జన సముద్రం న్యూస్ ఆగస్టు 25 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ రిపోర్టర్ అలవాల రవి



సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గాజుల రామపురం లో జరిగినాయి అట్టి మహాసభలో హుజూర్నగర్ మండల గోపాలపురం గ్రామవాసి అయిన కొప్పు సూర్యనారాయణ రాష్ట్ర సిపిఐ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు వారు అంచలంచలుగా ఎదుగుతూ సిపిఐ గ్రామ కార్యదర్శిగా మండల కార్యవర్గ సభ్యుడిగా ప్రజా సంఘం మండల రైతు సంఘం కార్యదర్శి సూర్యాపేట జిల్లా సిపిఐ కౌన్సిలింగ్ కార్యవర్గ సభ్యుడు గా కొనసాగినారు రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కవులు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శిగా అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిలర్ సభ్యుడిగా కొనసాగుతూ తెలంగాణ రాష్ట్రం సిపిఐ నాలుగో మహాసభలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యుడిగా ఎన్నికైనారు సిపిఐ పార్టీ రైతు సంఘం లో పనిచేస్తున్న పనిని గుర్తించినందుకు శివే రాష్ట్ర నాయకత్వానికి రైతు రాష్ట్ర రైతు సంఘం నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

## వైసీపీ కంచుకోటలను బద్దలు కొడుతున్న... “ముక్కా రూపానంద రెడ్డి” ..!!

- దాదివాండ్లపల్లి గ్రామం ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో లో టీడీపీలోకి భారీ చేరికలు..
- పసుపుమయం అయిన దాదివారిపల్లి.. రూపానంద రెడ్డి నేతృత్వంలో టీడీపీలోకి చేరిన 200 కుటుంబాల
- వైఎస్సార్‌సీపీకి గుడ్‌బై చెప్పిన బొజ్జవారిపల్లి పంచాయతీ దాదివారి పల్లి మరియు వడ్డిపల్లి హరిజనవాడ, పలు గ్రామాల ప్రజలు రూపన్న సారధ్యంలో టీడీపీతో కొత్త రాజకీయ పయనం
- దాదివారిపల్లి టీడీపీకి ఊపందించిన భారీ చేరికలు రూపానంద రెడ్డి పిలుపునకు స్పందించిన వందలాది కుటుంబాలు
- బొజ్జవారిపల్లి పంచాయతీ లో పసుపు పండుగ రూపన్న



పిలుపుతో వైసీపీని వీడి టీడీపీ బాట పట్టిన 200 కుటుంబాలు

- దాదివారిపల్లి లో ముక్కా రూపానంద రెడ్డి గారికి గజ మాల వేసి అభిమానం చాటుకున్న ప్రజలు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ ఆగస్టు జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా కోడూరు మండలంలోని బొజ్జవారిపల్లె పంచాయతీ,దాదివారిపల్లి గ్రామం నందు నిర్వహించిన విశేషమైన కార్యక్రమంలో 200కు పైగా వైఎస్సార్‌సీపీ మద్దతుదారు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుని టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమం రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ శ్రీ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు ముక్కా రూపానంద రెడ్డి కి గజమాలవేసి ఘనంగా స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు పార్టీలోకి చేరిన వారికి పసుపు కండువా కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, “ప్రజలు వైఎస్సార్‌సీపీ పాలనపై విసుగెత్తి, అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీవైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి దిశగా, ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీనే సరైన వేదికగా గుర్తించి భారీగా ప్రజలు చేరిక అవుతున్నారని.. రాబోయే రోజుల్లో మరెందరో వైసీపీ ను వీడి టీడీపీ లోకి చేరే అవకాశం ఉందని” ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ముక్కా రూపానంద రెడ్డి కి జనం అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ లో చేరిన వారి వివరాలునందలూరు సుబ్రమణ్యం రెడ్డి ఉరఫ్( చిట్టి) ఆధ్వర్యంలో నందలూరు శ్రీనివాసులరెడ్డి,సింగమాల వెంకట్ రెడ్డి, సింగమాల రామసుబ్బారెడ్డి, సింగమాల సుబ్రహ్మణ్యం రెడ్డి. చిన్నపోలు జయరామిరెడ్డి , నందలూరు నరసింహ రెడ్డి , నందలూరు సుబ్రమణ్యం రెడ్డి , నందలూరు సుబ్బరామిరెడ్డి , నందలూరు వెంకటసుబ్బరెడ్డి , నందలూరు వెంకట రెడ్డి , నంద్యాల వెంకట రెడ్డి , దేశీ నరసింహ రెడ్డి , నందలూరు రాజమోహన్ రెడ్డి నందలూరు సుమంత్ రెడ్డి మరియు ఉప్పులేటి బాల ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కడారి పెద్దయ్య పై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి:-మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ ఆగస్టు 24: డిండి :-



బిఆర్ఎస్ నాయకులు కడారి పెద్దయ్య పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.ఆదివారం కాంగ్రెస్ నాయకుల చేతిలో గాయపడిన నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన కడారి పెద్దయ్యను దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల జోలికి వస్తే ఊరుకోం అని ఆయన కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు.బిఆర్ఎస్ కార్యకర్తలలో అభద్రతా భావాన్ని పెంచేందుకు పన్నిన కుట్రలో భాగంగానే దాడులు చేయడం జరిగింది అని,ఈ కుట్రలు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మస్థైర్యంను దెబ్బతియలేవు అని ఆయన అన్నారు.పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు.గ్రామాలలో అభివృద్ధి చేయకుండా దాడులకు కాంగ్రెస్ నాయకులు పాల్పడుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులపై దాడులు చేయడం దారుణమన్నారు.వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఇంటర్మీడియట్ టైమ్స్ కాలేజీలో టాపర్ గా ఉత్తీర్ణత సాధించిన సిరికొండ భావన కృతి..

- నిరుపేద కుటుంబానికి చెందిన భావన కృతి లాప్టాప్ అందజేత...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:



.భువనగిరి పట్టణంలోనీ సిరికొండ భువనకృతి. తండ్రి. సిరికొండ కిరణ్ కుమార్ వారిదినిరుపేద కుటుంబం పదవ తరగతి వరకు గంజ్ హై స్కూల్ లో చదివి టాపర్ నిలిచింది. ఇంటర్మీడియట్ టైమ్స్ కాలేజీలో చదివి.1000/956. మార్కులు సాధించి కాలేజీకి మంచి పేరు తెచ్చింది. ఇప్పటివరకు చదువును కొనసాగించింది.తన పేదరికం వల్ల చదువును ఆపేయాలనుకున్నది . ఇట్టి విషయాన్ని భువనగిరి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు బింగి బిక్షపతి గారికి తెలిసింది. ఆ అమ్మాయిని పిలిపించి విషయాన్ని తెలుసుకొని అమ్మాయి చదువుకోవాలంటే నాకు ముఖ్యంగా ల్యాప్టాప్ అవసరం ఉన్నది అది కొనాలంటే మా దగ్గర ఆర్థిక ఇబ్బందికరంగా కారణంగా చదువు మానేయలనుకున్నాను. ఈ విషయాన్ని గమనించిన పట్టణ అధ్యక్షులు ఆలోచించేసి చేతనైన సహాయం చేయాలని ఉద్దేశంతో ఈ అమ్మాయికి న్యాయం చేయగలరని ఆలోచించి పేదల పెన్నిధి . నిరుపేదల ఆశాజ్యోతి తడక రమేష్ గారికి ఫోన్ చేసి విషయాన్ని వివరించారు. రమేష్ వెంటనే స్పందించి తన వంతు సాయంగా దాన గుణాన్ని నిరూపించుకొని లాప్టాప్ అందజేశారు ఈ విషయాన్ని సిరికొండ భువన కృతి నా చదువుకు సహకరిస్తున్న రమేష్ అన్నగారికి నన్ను అర్థం చేసుకున్న పట్టణ అధ్యక్షులు బింగి బిక్షపతి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిబిఆర్ లక్ష్మణ్. కొంగరి రవీందర్ సార్. అమృతం ఆంజనేయులు బింగి రాములు. వంగరి లక్ష్మీనారాయణ. అమృతం సోమయ్య. ఎలిమినేటీ కుమార్. పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి,ప్రజా సంఘాలకి తీరని లోటు

జనసముద్రం న్యూస్ ఆగస్టు 24: డిండి :-




నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలోని సిపిఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం అమరజీవి,కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగాసిపిఐ గ్రామశాఖ కార్యదర్శి వంకేశ్వరం చక్రి మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మరణం పార్టీ శ్రేణులని,పార్టీ నాయకులని ప్రజా సంఘాలను,నాయకులను కలచివేసింది అన్నారు.నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ మహమ్మారి నుండి కాపాడాలని ఆయన పోరాటం దేశ రాజకీయాల్లో చర్చకు దారితీసిందన్నారు.నల్లగొండ జిల్లా అన్నా,ప్రజలన్న వారికి ఎంతో ప్రేమని,ఉపాధి హామీ పథకం కోసం వారి పోరాటం గొప్పదని,నిత్యం ప్రజా సమస్యలపై వారి గళం విప్పుతూ పోరాడిన గొప్ప మహనీయుడు సురవరం సుధాకర్ రెడ్డి అని గుర్తు చేశారు.ఆయన ఆశయ సాధన కోసం నిత్యం పోరాడుతామని వారన్నారు.ఈ కార్యక్రంలో సిపిఐ గ్రామశాఖ సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్,బయ్యా శ్రీను,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎలిమినేటి హుసేన్,తవక్లాపూర్ గ్రామశాఖ మహిళ సమాఖ్య కార్యదర్శి ఎనమల్ల అనిత,నూనె రాములమ్మ,గోరటి జయమ్మ,మద్దెల లింగమ్మ,నూనె మల్లేష్,ఎనమల్ల గోపాల్,గోరటి సైదులు,నూనె నాగరాజు,ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్,ఏఐవైఎఫ్ గ్రామశాఖ కార్యదర్శి గోద మహేష్,సహాయ కార్యదర్శి ఎండి ఆదిల్,యాతం సైదులు,గ్రామస్తులు వేముల గణేశ్వర్ రావు,ఎనమల్ల దశరథం,వంకేశ్వరం ప్రేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చరిత ఘనతను పెకలిస్తున్న గుప్తనిధుల వేటగాళ్లు.........






- విరి దాడికి, రెండు పురాతన ఆలయాలు బలి.
- పురాతన ఆలయాల లక్ష్యంగా గుప్తనిధి వేటగాళ్ల తవ్వకాలు.
- శివలింగం రూపంలో ఉద్భవించిన ఈరన్న స్వామి.
- ఆ ఆలయంలో నాలు దిశల అద్భుతమైన శిల్పకళా సంపద.
- నిరుపయోగంగా వీరగల్లు శిల్పకళా విగ్రహాలు.
- ఆలయంలో శివలింగం, అమ్మవారు అనవాళ్ళు లేవు.
- అతి పురాతన ఆలయం ఆలస్యంగా వెలుగులోకి.
- అతి పురాతన - ఆలయాలుకు,ఘన చరిత్రకు పుట్టినిల్లు కుందుర్పి.

**కుందుర్పి -జనసముద్రం ఆగస్టు 25 న్యూస్:**

.చరితను, ఘనతను నానాటి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ప్రాంతంలో ఎదో ఒక మండలంలో ఎక్కడో ఒక చోటు గ్రామాలలో పురాతన చరిత్ర ఘనతను గుప్తనిదులు వేటగాళు అత్య ఆశకు పడి వీరి స్వార్థంతో పేకలిస్తున్నరని అనడంలో అతిశయోక్తి లేదు. ఇందుకు రుద్రంపల్లి గ్రామ చివరన బిశల మల్లన్న ఆలయం సమీపంలో ఇటీవల గుప్త నిధులు కోసం వేటగాళ్లు దాడి చేసిన విషయం ఇందుకు తార్కానంగా చెప్పవచ్చు. విజయనగర రాజుల హయమంలో సుందరంగా నిర్మించిన ఆలయం నేడు శిధిలా వ్యవస్థలో మగ్గుతుంది. నాటి రాజుల రాజరిక పాలన రాజ్యాలును కనుమరు గాయాయి. అనాడు సామంత రాజుల పాలన, పాళ్లేగాళ్ళ పాలన పతనమయ్యాయి. రాజుల పాలన చరిత్ర ఘనతను నేడు పరిరక్షణ చేసే ఆ శాఖ వారు లేక రాళ్లపాలయ్యాయి. రాజుల రాజ్యంలో సైనికులు విరోచితంగా ఆనాడు పోరాడిన వీరుగల్లు శిల్ప విగ్రహాలు ఆలయం వద్ద నిరుపయోగంగా నిలిచాయి. రాజ్యాలు పరిరక్షణ కోసం శత్రువులతో పోరాడిన సైనిక అధికారులు వీరి సైనికులు త్యాగాలను భవిష్యత్తు తరాలకు గుర్తుగా రాజులు ఆనాడు వీటిని వీరగల్లు శిల్ప విగ్రహాలు ఏర్పాటు చేసినరని చరిత్రకారులు పేర్కొన్నారు. దేశం, గ్రామం కోసం త్యాగం చేసిన వీరులు స్మారక విగ్రహాలే వీరగల్లు విగ్రహాలు. నేడు ప్రజా ప్రభుత్వాలు పాలనను అవతరించేలా నేటికీ కొనసాగుతుంది. అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయల పాలన ఎంతో ప్రాధాన్యత సంచరించు కోవడం విశేషం. ఈ ఆలయం మండల పరిధిలోని తెనగల్లు గ్రామ చివరన గొల్ల, చిక్కీరప్ప వ్యవసాయ క్షేత్రంలో అతి పురాతన చరిత్ర ఘనతను కల ఆలయం ఈరన్న స్వామి లింగోద్భావ రూపంలో వెలసినది. ఆలయంకు ముఖద్వారానికి ఇరుప్రక్కల పూర్ణకుంభాల వికసించే పుష్పాలతో స్వాగతం పలికేలా విజయనగర సామ్రాజ్యం ఆలయం నిర్మించినట్టు తెలిపే శాసనాలు చరిత్రకు చిహ్నంగా నిలిచాయి. పక్కనే ఉప ఆలయంలో పార్వతి అమ్మవారు వెలసగా ఈరెండు ఆలయాలను గుప్తనిధుల కోసం వేటగాళ్లు శివలింగం, అమ్మవారి మూలవిరాట్ విగ్రహాలను పేకలించేశారు గతంలోను. వాటి ఆనవాళ్లు లేవు. నిధి నిక్షేపాలు ఇక్కడ దాగి ఉన్నాయని అత్యంత ఆశతో స్వార్థపరులు మోకాలు లోతు నాలుగు చోట్ల గుంతలు తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి. ఈ ఆలయం రెండు ప్రాకారాలతో వెలిసినది. అలనాటి రాజుల ఆలయాన్ని రాతి కట్టడంతో సుందరంగా నిర్మించారు. ఒక ఆలయం శిథిలావస్థకు చేరుకోక మరొక ఆలయం నేటికీ కట్టడం చెక్కుచెదరలేదు. ఆనాడు ఓ వెలుగు వెలిగిన ఈ ఆలయం నేడు కళాహీనంగా నెలకొని ఆలయం అంతయు పచ్చని చెట్లుతో కనిపించక మునిగిపోయింది. ఆనాటి రాజుల కాలంలో బంగారు, వెండి నాణ్యాలు,నిధిని ఆలయంలో దాచి ఉంటారని అత్యాశ భావనతో అక్రమార్కులు స్వార్థపరులు ఈ రెండు ఆలయాలను లక్ష్యంగా గుప్తనిధుల వేటగాళ్లు దాడులు నిర్వహించారు. 16వ,శతాబ్దంలో ఈ ఆలయం నిర్మించిన చరిత్ర ద్వారా తెలుస్తుంది. గత 800ల సంవత్సరాల క్రితం జిల్లాలోనే అతి పురాతన ఆలయాలు, ఘన చరిత్రకు పుట్టినిల్లు కుందుర్పి మండలం అనడంలో సందేహం లేదు. చెరిగిపోతున్న చరిత చెదిరిపోతున్న ఘనతను చందంగా మండలంలో పురాతన , ప్రాచీన ఆలయాల దుస్థితి నెలకొంది. కుందుర్పిలో విజయనగర సామ్రాజ్యంలోని చాకలివారి గుట్ట, శివాలయం శోభాయమానంగా అలనాటి రాజులు నిర్మించారు. చోళ రాజులు , కళ్యాణి చాణిక్యులు పాండవుల నడియాడిన నేల మల్లయనూరులో 11 శతాబ్దంలో పంచలింగాలయం సుందరంగా నిర్మితం చేశారు. ఇలా ఎంతో ఘన చరిత్ర అత్యంత పురాతన, ప్రాచీన ఆలయాలుకు కుందుర్పికి నెలవుకు కొదవలేదుని ఆశాఖ అధికారులు చెప్పారు. కుందుర్పిలో వెలసిన కోట లక్ష్మీనరసింహ, వీరభద్ర, కోదండ రామ,స్వామి పేట చెన్నకేశవ, లక్ష్మీ వెంకటేశ్వర, గౌరీ శంకర, మల్లికార్జున, రుద్రంపల్లిలో ఈశ్వరాలయాలు వెలిసాయి. ఆలయంలో నల్లదిశాలు అపురూపమైన శిల్పకళా సుందరంగా నిర్మించడం విశేషంగా చఃపర్లను అలరిస్తున్నాయి. ఆలయంలో శివలింగానికి శివుడికి పూజలు పూలు తెచ్చి పూజించిన ఓ ఋషి ఆయన పరమశివుడు పులి పాదాలను ప్రసాదించగా వాటి నుండి ఆయన వ్యాఘ్ర పాదుడయ్యాడు అని తెలుస్తుంది. ఆలయం పడమర దిశగా రెండు నాగసర్పాలు, చేప ఏనుగ తొండాన్ని సైనికుడు కత్తితో దాడి జరిపినట్టు శిల్పకళా సంపద అపురూపంగా వెలిశాయి. వరాహం ,జోడు చేపలు ,వంటే జోడు గజరాజులు వెలిశాయి. నాగసర్పం ,తాబేలు, జోడు గజరాజులు ,పండును భుజిస్తున్నట్టు వానరుడు, జింక ,పులి, చిత్రాలు సూపర్ లకు దర్శనమిస్తున్నాయి. పడమర దిశకు నెమలి చేప కోతి ,లజ్జ గౌరీ, ఆవు దూడ పాలు తాగినట్టు, నెమలి శివలింగం చిత్రాలు వెలిశాయి. విజయనగర సామ్రాజ్యం కర్ణాటక సామ్రాజ్యమని, పోర్చుగీసు వారు వన్నెగరో రాజ్యం కూడి పిలుస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని తుంగభద్ర దక్షిణ ఒడ్డున దక్కన్ పీఠభూమిలో ఉంది. కాగా విజయనగర సామ్రాజ్యం 13 36 నుంచి 16 46 వరకు దక్షిణ భారతదేశంలో వర్ధిల్లిన ఒక గొప్ప సామ్రాజ్యం అని చెప్పవచ్చు. హరిహర రాజులు, బుక్కరాయలు, దీనిని స్థాపించారు. విజయనగర సామ్రాజ్యం రాజధాని కర్ణాటకలోని హంపి నిలయంగా మారింది. 14వ శతాబ్దంలో సంఘము వంశం కు చెందిన చంద్రవంశానికి చెందిన యాదవ వంశానికి చెందిన సంఘం రాజు వంశం. విజయనగర సామ్రాజ్యం 1646 స్థాపించారు. ఈ సామ్రాజ్యం అంతమయ్యే వరకు జీవించిన చాలా బలహీనమైన రాజ్యంలో కొనసాగిన కోట నగరాలైన పెనుగొండ తర్వాత చంద్రగిరి ఈ రెండు ప్రస్తుతం ఏపీ ఉమ్మడి జిల్లాలలో ఉన్నాయి. వీరి సామ్రాజ్యంలో అరూపమైన నిర్మాణంలు కోటలు, బురుజులు అద్భుతం గా చేపట్టారు. కృష్ణదేవరాయల ఈ మూడు రాజధానిలో ఆనె గొంది , కొప్పల, పెనుగొండ, హంపిలు కొనసాగాయి. కాగా 15 0 9- 15 29లో క్రీస్తుపూర్వం కృష్ణదేవరాయలు 38 ఏళ్ల పాలన కొనసాగింది. విజయనగరం 13 36-15 65 వరకు పెనుగొండ, 1506-15 92 చంద్రగిరి, 15 92-16 0 4, వేలూరు 16 04-16 46 వరకు వీరి పాలన కొనసాగింది. మండలంలో ఇటీవల రుద్రం పల్లి గ్రామం చివరన వెలసిన బిశల మల్లన్న ఆలయం సమీపంలో గుప్తనిధులు తవ్వకాలు జరపడం , వడ్డె పాలెంలో రెడ్డప్ప ఆలయంలో గుప్త నిధులు తవ్వకాలు జరిపడం ,ఇందుకు తార్కాణంగా చెప్పవచ్చు. రెండు ఆలయాల్లో గుప్త నిధుల ఈ వేటగాళ్లు నిందితుల పైన పోలీసులు కేసుల నమోదు చేశారు. పురాతన ప్రాచీన ఆలయాలను, కనుమరుగాతున్న కళాసంపద,ను ప్రభుత్వాలు, పాలకులు పరిరక్షించడం లేదు పట్టించుకునేవారు. ఏది ఏమైనా ప్రభుత్వాలు,పురాతన శాఖ అధికారులు ,ఇకనైనా స్పందించి భవిష్యత్తు భావితరాల కోసం ప్రాచీనాలయాలు కళా సంపదను కాపాడేలా పరిరక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# ప్రజల కోసం పోరాటం చేసే నాయకుడే కాకాని

- రాష్ట్ర నాయకులు ఆవుల తులసి రామ్ యాదవ్

**జనసముద్రం ఆగస్టు 25 న్యూస్:**

ప్రజల కోసం అవినీతిపై పోరాటం చేసే ప్రజానాయకుడు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అని వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి ఆవుల తులసీరామ్ యాదవ్ అన్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమంగా అరెస్టై, బెయిల్ మీద రావడంతో ఆవుల బ్రదర్స్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సహాయ సహకారాలతో కొండూరు సత్రం లోని వినాయకుని గుడి వద్ద పూజలు చేయించి 101 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగ భగ మండే సూర్యుని తమ చేతులతో ఆపేస్తాం అనుకునే వారికీ వారి చేతులో మాడి మసైపోతాయన్నారు.కాకాణి కి జట్లకొండూరు ప్రజలు సైనికులుగా ఉండి, 2029 ఎలక్షన్ లో అత్యధిక మెజారిటీ తీసుకుని వచ్చి కాకాణి కి కానుకగ ఇస్తామన్నారు. కాకాణి మంత్రివర్యులు అవుతారని, జగన్మోహన్ రెడ్డి తప్పక సీఎం అవుతారన్నారు.కాకాణి కి నమ్మిన బంటుగా ఉంటానన్నారు. అక్రమ అరెస్ట్ లకు భయపడే వ్యక్తి కాదనన్నారు.కాకాణి నమ్మిన వ్యక్తిని ఎప్పుడు కాపాడుకునే వ్యక్తి అని, అలాగే గ్రామంలో మమ్ములను నమ్ముకుని వున్నా



ప్రజలకు అధికార పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన తట్టుకుని నిలబడే వారిని కాపాడుకుంటామని వారికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం ఎవరికి శాశ్వతం కాదని మార్పులు జరుగుతాయని, అ మార్పు జరిగినపుడు, ఇప్పుడు గ్రామంలో చేసే అరాచకాలు సాక్షాలతో చూపించి తప్పు చేసిన ప్రతి ఒక్కరి మీద చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. పై కార్యక్రమం లో స్కూల్ కమిటీ మెంబర్ ఆవుల జగదీష్ వైసిపి నాయకులు ఆవుల రమేష్ యాదవ్, పచ్చిపాల రామచంద్ర రెడ్డి, స్కూల్ కమిటీ నెంబర్స్ చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కట్టుమూరి శ్రీనివాసులు శివకుమార్ యాదవ్, నీటి సంఘం డైరెక్టర్ పల్లంరెడ్డి ప్రసాద్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుంజి రమేష్ ఈపూరు రవీంద్ర, బధిపూడి సురేష్, మునగల,సునీల్, ఉడుత మధు, పెంచలయ్య, బాబు, చెముడుగుంట రాజగోపాల్, మొగల్ షాహుల్, మంద ప్రసాద్, ఆవుల మురళి,యాదవ్, ఆవుల బాబురావ్ యాదవ్, ఆవుల భాస్కర్ యాదవ్, కసుమూరు మణి,కసుమురు పెంచలయ్య, నల్లిపాక కోటి,శివమణి, స్కూల్ కమిటీ చైర్మన్ చెంచమ్మ, కోవూరు వెంకటేశ్వర్లు,వార్డు మెంబరు వెంకటరమణయ్య,పంతగిరి వెంకయ్య,చెంచయ్య, అంకయ్య, గ్రామస్థులు అందరు పై కార్యక్రమం పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా లింగమయ్య స్వామి బోనాలు



**జనసముద్రం న్యూస్ ఆగస్టు 24: డిండి :-** సంస్కృతి,సంప్రదాయాల్లో భాగమైన బోనాల పండుగలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని యాదవులు దయానంద లింగమయ్య స్వామి బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు.స్థానిక బొడ్రాయి వద్ద



నుండి ఆడపడుచులు బోనం ఎత్తుకొని గ్రామ పురవీధుల నుండి డబ్బుల చప్పుల్లు, హుజూర్నగర్ కటారు నృత్యాలు,డీజే పాటల నడుమ అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించి, లింగమయ్య స్వామి గుడి వద్దకు తరలివెళ్లి స్వామివారికి నైవేద్యం సమర్పించి యాదవ సోదర సోదరీమణులు, గ్రామస్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,చిన్నారులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో చీరలు బిర్యాని పంపిణీ



గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బాలాజీ నగర్ లోని ప్రగతి సేవా సంస్థ ఆఫీసు నందు గౌమతి వల్లి వర్థంతి సందర్భంగా టమాటో ఏజెన్సీ సెల్వి దాతృత్వం తో 50 మంది పేద మహిళలకు చీరలు మరియు వెజిటేబుల్ బిర్యాని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కదువేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ తన తల్లి వర్థంతి సందర్భంగా సెల్వి గత ఆరు సంవత్సరాలనుండి ఈ సేవా కార్యక్రమం ప్రగతి ద్వారా చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ వారు వ్యాపార రీత్యా అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు, పి.డి.కరిముల్లా, టీచర్ మామదురు రాదయ్య, మేడనూరు సురేష్ రెడ్డి వివంసి మెంబర్ వెంకటేశ్వర్లు కె ఆర్ ఎం పోతిరెడ్డి పెంచలయ్య కోట వెంకటేశ్వర్లు,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు అన్నదాన.



శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతమ్ తో గుదూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో వక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మీరందరూ వృద్ధులు కనుక ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ డాక్టర్స్ సలహాలు పాటించి మీ జీవితాన్ని ఆనందంగా గడపాలని , అదేవిధంగా నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్ముడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ %ఢ% బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ , సతీమణి మహేశ్వరి, వృద్ధులు మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు

# మీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం



- జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి

గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో రామలింగయ్య కాలనీ వద్ద ఉన్న జగనన్న లేఔట్ లో 40 ఇళ్ళపైగా జీవనం సాగిస్తున్నారు. 70 ఇళ్లు కన్స్ట్రక్షన్ జరుగుతున్నాయి. రోడ్లు కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నామంటూ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి స్వగృహం నందు కాలనీవాసులు అర్జీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ చినుకు పడిందంటే చాలు స్కూల్ నుండి మా పిల్లలు ఈ రోడ్డుమీద పోవాలన్నా కూడా చాలా ఇబ్బందికరంగా మారింది అంటూ వాపోతున్నరు.అలాగే ఇక్కడ ఇల్లులు నిర్మించుకోవాలన్నా ట్రాక్టర్లు రావాలన్నా చాలా ఇబ్బందికరంగా మారిందంటూ వాపోతున్నారు. శ్రావణి రెడ్డి త్వరలోనే మీ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి త్వరగా చర్యలు తీసుకొంటామని కాలనీవాసులకి తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు



చిట్టమూరు మండలం బయ్యవారికండ్రిగలో కొలువైన భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలను వారం రోజులు పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆదివారం వెంకయ్య స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పుష్పాలంకరణలు చేపట్టి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా భక్తి పాటలు,భజనలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు వెంకయ్య స్వామిని దర్శించుకున్నారు.ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. 200 మందికి పైగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# దళితులను విభజించడం మంచిది కాదు

- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్




ఎస్సీ విభజనను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎంపీ చింతామోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరులో మాల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన చైతన్య యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఎస్సీ బీసీ మైనార్టీలకు కూడా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు రాజ్యాంగ రూప కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచ దేశాల్లోకెల్లా గొప్పది అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు, మాధవ్, సుందరం, ఎస్సీ ఉద్యోగులు పాల్గొన్నారు